# కా॥ ఏ.బి.బర్దన్‌కు జోహార్లు

**వృద్ధతరం** కమ్యూనిస్టు నాయకులు, భారత కమ్యూనిస్టు పార్టీ పూర్వప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు అయిన కా॥ఏ.బి.బర్దన్ (92 సం॥లు) దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ 2016 జనవరి 2వ తేదీన కన్నుమూశారు. భారతదేశంలో వామపక్ష ఐక్యతకోసం ఆయన పాటుపడ్డారు.

కా॥ ఏ.బి. బర్దన్ జాతీయోద్యమంలో పాల్గొన్నారు. మహారాష్ట్రలో విద్యార్థి నాయకునిగా, ట్రేడ్ యూనియన్‌గా కృషిచేశారు. ఆకాలంలో ఆయన నిర్వహించిన రాజకీయ కార్యకలాపాలకుగాను తీవ్రమైన నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు. కమ్యూనిస్టు రాజకీయాలను చేపట్టనీయకుండా ఇవేవీ ఆయనను నిరోధించలేకపోయాయి.

దివంగత నాయకునికి సిపిఐ(ఎం.ఎల్) కేంద్రకమిటి జోహార్లర్పిస్తూ, సిపిఐ కేంద్రకమిటికి, కా॥ ఏ.బి. బర్దన్ కుటుంబసభ్యులకు హృదయపూర్వక సంతాపాన్ని తెలియపరుస్తోంది.

**విశ్వం**
**ప్రధాన కార్యదర్శి, సిపిఐ(ఎం.ఎల్)**

**2016 జనవరి 2**